RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం AKSHARA VEDAM TELUGU DAILY

Published at Karimnagar circulated in : Telangana | సంచిక : 1 | సంపుటి : 03 | శుక్రవారం 28-11-2025 | పేజీలు -6 | వెల: రూ. 05.00

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

## ఓటు హక్కుకు ఆధార్ ధ్రువీకరణ కాదు

- ఎస్ఐఆర్' సమర్థనీయమే - సిజెఐ వ్యాఖ్యలు
- పిటిషన్లపై విచారణ 2కు వాయిదా

న్యూఢిల్లీ -నవంబర్ 27 అక్షర వేదం

వయోజన ఓటు హక్కు పొందేందుకు ఆధార్ ధ్రువీకరణ పత్రం కాబోదని, అది కేవలం సంక్షేమ పథకాల అమలు కోసం ఏర్పాటు చేసింది మాత్రమేనని సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కసరత్తుపై ఎన్నికల సంఘం (ఇసి) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోరుమల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా

-మిగతా 2 లో




## సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి ఎదిగాం

- స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ ప్రారంభం
- అంతరిక్షంలో ఇది ఒక గొప్ప మైలురాయి
- భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక
- భారత అంతరిక్ష రంగం భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధిస్తుంది
- "ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుంది



న్యూఢిల్లీ -నవంబర్ 27 అక్షర వేదం

శంషాబాద్‌లో స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. తొలి ప్రయివేటు కమర్షియల్ రాకెట్ విక్రమ్-1ను ఆవిష్కరించారు. స్కైరూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశంలోనే అతిపెద్ద ప్రయివేటు రాకెట్ ఫ్యాక్టరీ కావడం విశేషం. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. స్కైరూట్ బృందానికి అభినందనలు తెలిపారు. అంతరిక్షంలో ఇది ఒక గొప్ప మైలురాయి అని పేర్కొన్నారు. భారత యువశక్తి నైపుణ్యానికి స్కైరూట్ గొప్ప ప్రతీక అని పేర్కొన్నారు. భారత అంతరిక్ష రంగం భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధిస్తుందని తెలిపారు. "ఈ విజయం భారత యువశక్తికి స్ఫూర్తినిస్తుంది. సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి మన ప్రస్థానం ప్రారంభమైంది.

-మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఓఎస్డీ

- విచారించిన సిట్..
- రెండు గంటల పాటు ప్రశ్నలు

హైదరాబాద్ -నవంబర్ 27 అక్షర వేదం

తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న సిట్ మళ్లీ విచారణ ప్రారంభించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఓఎస్డీ రాజశేఖర్‌రెడ్డిని పోలీసులు విచారిం చారు. జూబ్లీహిల్స్ పీఎస్ లో గురువారం అతన్ని రెండు గంటల పాటు ప్రశ్నించారు. ఇటీవల హైదరాబాద్ సీపీగా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్.. ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కేసు విచారణ ఏ దశలో ఉంది? ఇప్పటి వరకు దాఖలు చేసిన ఛార్జ్‌షీట్లు తదితర అంశాలపై ఆరా తీశారు. కేసు విచారణపై దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలోనే కేసీఆర్ ఓఎస్డీని విచారించినట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో బాధితులు, నిందితులను

-మిగతా 2 లో

## మూడు రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి

### చైనా, జపాన్‌ల స్థాయే లక్ష్యం

- కొత్త రంగాల్లో, కొంగొత్త మార్గాల అన్వేషణ
- మన యువత ప్రపంచంతోనే పోటీపడాలి
- అభివృద్ధిని ప్రతిబింబించేలా తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి






హైదరాబాద్ -నవంబర్ 27 అక్షర వేదం

రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆ మేరకు తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించాలని ఆయన ఉన్నతాధికారులను ఆదేశించారు. అది వాస్తవిక దృక్పథాన్ని ప్రతిబింబించేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలని కోరారు. కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్), పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ (ప్యూర్), రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ (రేర్)గా వాటిని విభజించాలని దిశా నిర్దేశం చేశారు. వీటితోపాటు రాష్ట్రాభివృద్ధిని ప్రతిబింబించేలా 'తెలంగాణ రైజింగ్-2047 పాలసీ

-మిగతా 2 లో



## వైట్‌హౌస్ వద్ద కాల్పులు

- ఇద్దరు నేషనల్‌గార్డ్స్ మృతి..
- ట్రంప్ ఆగ్రహం

వాషింగ్టన్

అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో వైట్‌హౌస్‌కు అతి సమీపంలో జరిగిన కాల్పులు కలకలం సృష్టించాయి. శ్వేత సౌధానికి కొన్ని అడుగుల దూరంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు వెస్ట్ వర్జీనియా నేషనల్ గార్డ్స్ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. గాయడిపన గార్డ్స్ మొదట మరణించినట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్, వాషింగ్టన్ మేయర్ మురియల్ బౌజర్ తెలిపారు. ఈ దాడి ఒక పక్కా ప్రణాళికతో కూడిన దాడిగా మేయర్ అభివర్ణించారు. ఇది పక్కాగా నేషనల్ గార్డ్‌ను లక్ష్యంగా చేసుకున్న దాడిగా స్పష్టం చేశారు. దాడిచేసిన వ్యక్తి శ్వేత సౌధానికి సమీపంలోని మూల మలుపు తిరగగానే గార్డ్స్‌పై కాల్పులు జరపడం ప్రారంభించాడని పోలీస్ చీఫ్ జెఫ్రీ కారోల్ వెల్లడించారు. కాల్పులు జరిగిన వెంటనే సమీపంలో ఉన్న ఇతర నేషనల్ గార్డ్ సభ్యులు అలర్ట్ అయ్యారు. వెంటనే కాల్పులు జరిగిన ప్రదేశంలోకి పరుగెత్తుకు వచ్చి, కాల్పులు జరిపిన నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పట్టుకునే క్రమంలో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. అనంతరం అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి కూడా కాల్పుల్లో గాయాలయ్యాయని, అయితే అవి ప్రాణాపాయం కలిగించేవి కావని పోలీసులు చెబుతున్నారు. అయితే ఈ దాడిలో ఒకరు పాల్గొన్నారా? ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

-మిగతా 2 లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

### ప్రధాని సమయమిస్తే సీఎం నాయకత్వంలో ఢిల్లీకి వస్తాం

- 9వ షెడ్యూల్‌లో చేర్చేలా రాజ్యాంగ సవరణ జరగాలి
- పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా చర్చకు తేవాలి
- రాజకీయాలకతీతంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కృషిచేయాలి
- ఎంపీల సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్ - -నవంబర్ 27 అక్షర వేదం

ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమయమిస్తే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఢిల్లీకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బీసీలకు సంబంధించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. తొమ్మిదో షెడ్యూల్ చేర్చేందుకు రాజ్యాంగ సవరణ జరగాలని చెప్పారు. తెలంగాణకు చెందిన ఎంపీలు పార్లమెంటు సమావేశంలో

-మిగతా 2 లో

## ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ కష్టమే..!

- ఐఎంఎఫ్ అంచనా
- రూపాయి పతనంతో దెబ్బ
- లక్ష్యాన్ని చేరడానికి మరో ఏడాది పట్టొచ్చు



వాషింగ్టన్

భారత ఆర్థిక వ్యవస్థ అనుకున్న సమయంలో 5 ట్రిలియన్ డాలర్లకు చేరడం కష్టమేనని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) స్పష్టం చేసింది. ఆ స్థాయికి చేరడానికి గతంలో అంచనా వేసిన దానికంటే ఎక్కువ సమయం పట్టవచ్చని విశ్లేషించింది. అంచనాల కంటే తక్కువ జిడిపి వృద్ధి చోటు చేసుకోవడంతో పాటుగా అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి మారకం విలువ పతనం ఆర్థిక వ్యవస్థకు ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. ఆర్థిక సంవత్సరం 2027-28 నాటికి భారత ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరనుందని 2025 ఫిబ్రవరిలో తొలుత వేసిన అంచనాలను ఐఎంఎఫ్ తాజాగా సవరించింది. ఈ లక్ష్యం మరో ఏడాది ఆలస్యమై 2028-29 నాటికి నెరవేరొచ్చని విశ్లేషించింది. ఐఎంఎఫ్ రిపోర్ట్ వివరాలు.. 2025-26 నాటికి 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ నమోదు కావొచ్చని అంచనా. 2027-28 మార్చి ముగింపు నాటికి 4.96 ట్రిలియన్ డాలర్లుగా ఉండొచ్చు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26లో జిడిపి 6.6 శాతంగా, వచ్చే ఏడాది 2026-27లో 6.2 శాతం వృద్ధి ఉండొచ్చు. డాలర్‌తో రూపాయి మారకం

-మిగతా 2 లో

## నామినేషన్ల పర్వం షురూ

### రేపే నామినేషన్లకు చివరి రోజు




- తొలిరోజు మందకొడిగా దాఖలు
- సర్పంచ్ స్థానాలకు 3,242..వార్డులకు 1,821
- అత్యధికంగా నల్లగొండలో 421
- అత్యల్పంగా ములుగులో 22

హైదరాబాద్ -నవంబర్ 27 అక్షర వేదం

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ల ప్రక్రియ మొదటి రోజు మందకొడిగా సాగింది. తొలి రోజు నామినేషన్లు దాఖలు చేయడానికి ఆశావహులు అంతగా ఆసక్తి చూపలేదు. ఇంకా రెండు రోజులు గడువుండటంతో పాటు నామినేషన్ వేయడానికి కావాల్సిన డాక్యుమెంట్లను సమకూర్చుకోవడం తదితర అంశాలపైనే అభ్యర్థులు దృష్టి పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడుతలో 4,236 సర్పంచ్ స్థానాలకు

-మిగతా 2 లో

## అమరావతే గ్రోత్ ఇంజన్



- రెండోదశ ల్యాండ్ పూలింగ్‌కు సహకరించండి
- రాజధానిగా గుర్తించాలని కేంద్రాన్ని కోరతాం
- రైతులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి -నవంబర్ 27 అక్షర వేదం

: అమరావతే రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఉండాలని, రాజధాని అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. సచివాలయంలో రాజధాని రైతులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజధాని రైతులకు న్యాయం చేయడం తన బాధ్యత అని అన్నారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి ఫలాలను రాజధాని రైతులే ముందు అందుకోవాలని చెప్పారు. రాజధానిలో రెండో విడత ల్యాండ్ పూలింగులో

-మిగతా 2 లో

## ఓటు హక్కుకు ఆధార్ ధ్రువీకరణ కాదు

మొదటి తరువాయి

పౌరసత్వానికి ఆధార్ ధ్రువీకరణ పత్రం కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఇసికి ఉందని పేర్కొంది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఇసిని ఆదేశించింది. తరువాత తదుపరి విచారణను డిసెంబర్ 2కి ధర్మాసనం వాయిదా వేసింది.

పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ..ఎస్ఐఆర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. దీనివల్ల నిరక్షరాస్యులు తమ ఓటు హక్కు కోల్పోయే ప్రమాదముందన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. అలాగే ఒక వ్యక్తికి మానసిక స్థితి సరిగా లేకపోతే బిఎల్‌వో తీర్పు చెప్పగలరా? చట్టం పరిధికి వెలుపల ఉన్న అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ఈ హక్కును నిర్ణయించ కూడదు. అందుకే ఇది అసమంజసమైనదని కపిల్ వాదించారు.

పిటిషనర్ల తరపున మరో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపిస్తూ ఆర్టికల్ 324 నుండి ఎన్నికల సంఘం తీసుకున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో కొన్నింటికి అనుమతి లేదని, అధికార పరిధి లేదని వాదించారు. దీనికి సిజెఐ సూర్యకాంత్ జోక్యం చేసుకుని ఎన్నికల సంఘానికి ఎప్పటికీ ఎస్ఐఆర్ అధికారం ఉండదా? అని ప్రశ్నించారు. ఇది సాధారణ నవీకరణ కాదని, ప్రత్యేక సవరణ జరుగుతుందని అన్నారు. అందుకే ఈ ప్రక్రియను సమర్థించాల్సి ఉందని వ్యాఖ్యానించారు. దీనికి సింఘ్వి బదులు ఇస్తూ గత ఆరు నెలల్లో ఎస్ఐఆర్ ప్రక్రియకు ఈ కోర్టు చాలా మెరుగులు దిద్దిందని, కానీ చట్టం కానిది చట్టంగా మిగిలిపోయిందని అన్నారు. ఎస్ఐఆర్ వంటి ఏ ప్రక్రియనైనా నిర్వహించే ముందు రాజ్యాంగాన్ని అనుసరించాలని సింఘ్వి ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.

## సైకిల్‌పై రాకెట్ మోసుకెళ్లే స్థితి నుంచి ఎదిగాం

మొదటి తరువాయి

వ్యవసాయం, వాతావరణ అంచనాల్లో మరింత విజ్ఞానం సాధించాలి. స్పేస్ సెక్టార్‌లో కో ఆపరేటివ్, ఎకో సిస్టమ్‌ను తీసుకువచ్చాం. జన్‌జీ అనుకున్నది సాధించేలా ప్రభుత్వం సహకరిస్తుంది. అంతరిక్ష రంగంలో కేంద్రం ఇస్తున్న మద్దతు వల్లే స్టార్టప్‌లు వస్తున్నాయి. ప్రయివేటు రంగంలోనూ అంతరిక్ష సంస్థలు పుట్టుకొస్తున్నాయి. జన్‌జీ ఇంజినీర్లు, డిజైనర్లు, కోడర్స్, సైంటిస్టులు అవకాశాలు అందిపుచ్చుకోవాలి" అని మోడీ తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఓఎస్‌డీ

మొదటి తరువాయి

ఇప్పటికే పలువిడతలుగా సిట్ విచారించింది. నలుగురు పోలీసు అధికారులను కూడా సస్పెండ్ చేసింది. ఈ కేసులో కీలక నిందితుడు రాధాకిషన్‌రావు రిమాండ్ రిపోర్టులో 'భారత రాష్ట్రసమితి సుప్రీం' అనే పదాన్ని వాడారు. అంటే, కేసీఆర్ ఆదేశాల మేరకే తాము ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్టు అప్పట్లో రాధాకిషన్‌రావు చెప్పి రనేవిధంగా రిమాండ్ రిపోర్టులో ఉంది. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌కు ఓఎస్‌డీగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డిని విచారణకు పిలిచినట్టు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్ ఓఎస్‌డీ

మొదటి తరువాయి

**ట్రంప్ ఆగ్రహం**

నేషనల్ గార్డ్ సభ్యులపై కాల్పులు జరిపిన ఘటనపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాల్పులు జరిపిన వ్యక్తిని అధ్యక్షుడు ట్రంప్ తీవ్రం గా విమర్శించారు. గాయపడిన గార్డ్ సభ్యులు త్వరగా కోలుకోవాలని, కాల్పులు జరిపిన వ్యక్తికి కఠిన శిక్ష పడుతుందని హామీ ఇస్తూ, సైనిక దళాలకు, పోలీసులకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. "ఇద్దరు నేషనల్ గార్డ్స్‌పై కాల్పులు జరిపి, వారిద్దరినీ తీవ్రంగా గాయపరిచిన ఆ జంతువు కూడా తీవ్రంగా గాయపడింది. అయినప్పటికీ అతను భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. దేవుడు మన గొప్ప నేషనల్ గార్డ్‌ను, మన సైన్యాన్ని, లా ఎన్‌ఫోర్స్‌మెంట్ మొత్తాన్ని ఆశీర్వదించుగాక. వీరు నిజంగా గొప్ప వ్యక్తులు. అమెరికా అధ్యక్షుడిగా నాతో పాటు, అధ్యక్ష కార్యాలయంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరూ, మీతోనే ఉన్నాం" అని ట్రంప్ అన్నారు. దాడికి పాల్పడిన నిందితుడు ఆఫ్ఘన్ దేశానికి చెందిన వాడిగా గుర్తించగా, ఆ దేశ పౌరులకు వీసాలు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించారు.

**500 మంది గార్డ్స్ మోహరింపు**

గార్డ్స్‌పై కాల్పుల జరిగిన నేపథ్యంలో శ్వేత సౌధానికి భద్రత పెంచారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆదేశాల మేరకు వాషింగ్టన్ డీసీకి అదనంగా 500 మంది నేషనల్ గార్డ్ దళాలను మోహరించనున్నట్టు రక్షణ కార్యదర్శి పీట్ హెగ్‌సెత్ ప్రకటించారు. ప్రస్తుతం నగరంలో 2,200 మందికి పైగా సైనికులు విధులు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. గార్డ్స్‌పై జరిగిన దాడిపై హెగ్‌సెత్ తీవ్రంగా స్పందించారు. ఇదొక పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఇది సైనికుల లక్ష్యంగా జరిగిన దాడిగా చెప్పారు. తమ రాజధానిని నగరాలను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఈ దాడి వైట్‌హౌస్‌కు కేవలం అడుగుల దూరంలో జరిగిందని, ఇది సహించరానిది అని ఆయన ఉద్ఘాటించారు.

## ఐదు ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థ కష్టమే..!

మొదటి తరువాయి

విలువ పడిపోతున్నందున బలహీనమైన వృద్ధికి దారితీస్తుంది.

**అమెరికా సుంకాలతో ఒత్తిడి..**

భారత్‌పై అమెరికా విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపనున్నాయని ఐఎంఎఫ్ తెలిపింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై విధించిన 50 శాతం టారిఫ్‌లు దేశ ఎగుమతుల వృద్ధిని, పెట్టుబడుల విశ్వాసాన్ని, వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తాయని హెచ్చరించింది. అధిక సుంకాలు, ప్రపంచ వాణిజ్య భారం, భౌగోళిక అంశాలు భారత ఆర్థిక వ్యవస్థకు నష్టాన్ని కలిగిస్తాయని ఐఎంఎఫ్ తెలిపింది. కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియకు (సిఐఆర్‌పి) తీసుకుంటున్న సమయం 700 రోజులకు పైగా పెరిగిందని, దీనివల్ల పెట్టుబడి సామర్థ్యం, విశ్వాసం పడిపోనుందని పేర్కొంది. దేశంలో ప్రయివేటు పెట్టుబడులు అస్థిరంగా ఉన్నాయని తెలిపింది. వాటి స్థానంలో ప్రభుత్వ పెట్టుబడులు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొంది. ప్రభుత్వం చేస్తోన్న అధిక అప్పులు నామమాత్రపు జిడిపి పెంచడానికి సరైన మార్గం కాదని సూచించింది.

# మూడు రీజియన్లుగా రాష్ట్రాభివృద్ధి

మొదటి తరువాయి

డాక్యుమెంట్'ను రూపొందించాలని ఆదేశించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను పాలసీ డాక్యుమెంట్‌లో పొందుపరచాలని కోరారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025' పై గురువారం హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, అజహరుద్దీన్, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకష్ణారావు, ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్-2047కు ప్రభుత్వం సిద్ధమవుతోందని సీఎం ఈ సందర్భంగా చెప్పారు. అందరికీ సమాన అవకాశాలు, సమీకృత అభివృద్ధే లక్ష్యంగా రానున్న 22 ఏండ్లకు ఈ భవిష్యత్ కార్యాచరణ ఉండబోతోందని తెలిపారు. డిసెంబరు 8,9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహించబోయే గ్లోబల్ సమ్మిట్‌తో రాష్ట్ర భవిష్యత్‌ను కొత్త పుంతలు తొక్కించబోతున్నామని వివరించారు. ఆ సందర్భంగా తెలంగాణలో ఉన్న అపారమైన పెట్టుబడుల అవకాశాలను ప్రపంచ పెట్టుబడిదారుల ముందు ఉంచబోతున్నామని సీఎం తెలిపారు. తద్వారా ఇక్కడ పెట్టుబడులు పెట్టటం వల్ల కలిగే ప్రయోజనాలపై రెండు రోజులపాటు విస్తృతంగా ప్రచారం చేస్తామని చెప్పారు. అందుకే ఆ కార్యక్రమానికి భవిష్యత్ వేదికను కూడా ఫోర్త్ సిటీలోనే ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. విభిన్న రంగాల్లో పారిశ్రామిక అభివృద్ధికి గల అవకాశాలను వివరించి, వివిధ రూపాల్లో ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ దార్శనిక భవిష్యత్ పత్రమని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర భవిష్యత్తుకు అది సమగ్ర రూపమని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ఈ డాక్యుమెంట్‌ను తయారు చేయబోతున్నామని అన్నారు. సమాన వృద్ధి, మహిళా సాధికారత, యువశక్తి, స్థిరమైన అభివృద్ధి.. ఇలా ఈ మూడు ప్రధాన రంగాలపై వ్యూహాన్ని రూపొందించబోతున్నామని విశదీకరించారు. తెలంగాణను భారత దేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దడం తమ విజన్ డాక్యుమెంట్ లక్ష్యమని సీఎం తెలిపారు. చిన్న రాష్ట్రమైనా ఇక్కడ ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి తెలిపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధిలో పక్క రాష్ట్రాలతో కాదు చైనా, జపాన్‌లతోనే పోటీ పడే లక్ష్యాలతో తెలంగాణ దూసుకుపోతోందని అన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, క్వాంటమ్ టెక్నాలజీ, కత్రిమ మేధస్సు, స్టార్టప్‌లు, టూరిజం, ఎగుమతుల్లాంటి రంగాలు రానున్న రెండు దశాబ్దాల్లో ఆర్థిక వృద్ధికి కీలకమని సీఎం తెలిపారు. తమ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, సులభ అనుమతులు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్లు రాష్ట్రాన్ని పెట్టుబడిదారులకు మొదటి గమ్యస్థానంగా నిలబెట్టనున్నాయని వివరించారు. ఈ బలాలే పునాదిగా, మరిని పెట్టుబడులను ఆకర్షించే విధంగా విజన్ డాక్యుమెంట్ ఉండబోతోందని సీఎం తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ తెలంగాణ ఇలా మూడు జోన్లుగా మార్చి, సమతుల్యాభి వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని సీఎం చెప్పారు. అదే సమయంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామనీ, ఆ మేరకు వ్యవసాయ కార్యాచరణ కూడా విజన్ డాక్యుమెంట్‌లో భాగం కాబోతోందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో మహిళా సాధికారత కూడా అత్యంత ప్రధానమైన అంశమని వివరించారు. అందుకే కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. డెవలప్‌మెంట్ ఎకానమీలో కాలుష్యం వల్ల కలిగే నష్టాలపై కూడా దృష్టి సారిస్తామని తెలిపారు. అందుకే 'నెట్-జీరో' తెలంగాణను ఆవిష్కరించబోతున్నామని చెప్పారు. బ్లూ అండ్ గ్రీన్ హైదరాబాద్ లక్ష్యంగా తెలంగాణ-2047 డాక్యుమెంట్‌లో మూసీ పునరుజ్జీవం, అందులో భాగంగా 2,959 చెరువులు, పార్కులు, అటవీ ప్రాంతాలను వాటి పూర్వ స్థితికి తీసుకురావటాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించాలి

మొదటి తరువాయి

ఈ అంశంపై ప్రత్యేకంగా చర్చకు తేవాలని సూచించారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఎంపీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా ఎంపీల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. బీసీల రిజర్వేషన్ అంశంపై పార్లమెంటు సమావేశాల్లో నిర్దేశిత ఫార్మాట్‌లో వాయిదా తీర్మానం లేదంటే ప్రశ్నోత్తరాల్లో చర్చకు తేవాలని కోరారు. ప్రధానమంత్రిని కలిసి అన్ని పార్టీల ఎంపీలూ వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. బీసీల రిజర్వేషన్‌కు సంబంధించి రాష్ట్రంలో ఎపిక్ సర్వే జరిగిందనీ, ఎంపిరికల్ డాటా ఆధారంగా అసెంబ్లీలో బీసీల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు. ఆ బిల్లు గవర్నర్ నుంచి కేంద్రానికి వెళ్లి అక్కడ పెండింగ్‌లో ఉందని వివరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు అనుకూలంగా ఎంపీలందరూ పార్టీలకతీతంగా ఒక బృందంగా ఏర్పడి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేయాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి సూచించారని




అన్నారు. ఎంపీలు అడిగిన సమాచారం నిమిషాల్లో లేదా గంటల్లో అందించేందుకు ఢిల్లీలో ప్రణాళిక ఆధ్వర్యంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామనీ, దీన్ని వినియోగించుకోవాలని సూచించారు. నీటిపారుదల శాఖ, విద్యుత్ శాఖ, జీఎస్టీ తదితర విషయాలకు సంబంధించి కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పథకాలకు గురించి గతంలో లేఖలు రాశామని గుర్తు చేశారు. అవి ఢిల్లీలోని ప్రత్యేక విభాగంలో ఎంపీలకు అందుబాటులో ఉంటాయనీ, వాటి ఆధారంగా ఎంపీలు కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

**రాష్ట్ర భవిష్యత్ నిర్మాణానికి విజన్ డాక్యుమెంట్**

వచ్చేనెల తొమ్మిదో తేదీ నాటికి ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, రాష్ట్ర భవిష్యత్తు నిర్మాణానికి సంబంధించి విజన్ డాక్యుమెంట్-2047 ఆవిష్కరించబోతున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. దేశంలో, ప్రపంచంలో ప్రముఖులను దిగ్గజ కంపెనీలను ఆహ్వానిస్తున్నామని వివరించారు. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యసాధనకు అవసరమైన వనరులు, ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కమిటీలు వేస్తున్నామనీ, కేంద్ర మంత్రులు, ఎంపీలందరినీ ఆహ్వానించాలని భావిస్తున్నామని చెప్పారు. ఆసక్తి ఉన్న ఎంపీలు పేర్లు ఇస్తే కమిటీల సభ్యులుగా నమోదు చేస్తామన్నారు. ప్రముఖ వ్యక్తులు, సంస్థలతో ఎంపీలు ఎవరికైనా పరిచయం ఉంటే వివరాలు ఇస్తే వారిని గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానిస్తామని చెప్పారు. కేంద్రానికి సంబంధించిన 12 శాఖల ద్వారా 47 అంశాలను గుర్తించామని అన్నారు. సెమీ కండక్టర్లకు సంబంధించిన అంశం కూడా చర్చించామన్నారు.

## నామినేషన్ల పర్వం షురూ

మొదటి తరువాయి




3,242, 37,440 వార్డులకు కేవలం 1,821 నామినేషన్లు దాఖలయ్యాయి. 318 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న నల్లగొండలో అత్యధికంగా 421 నామినేషన్లు వచ్చాయి. 48 స్థానాలున్న ములుగు జిల్లాలో అత్యల్పంగా 22 నామినేషన్లు వచ్చాయి. 1,246 వార్డుమెంబర్లకు గాను సంగారెడ్డిలో అత్యధికంగా 149, మెదక్, కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లాల్లో 4 చొప్పున నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్ర, శనివారాల్లో పెద్ద ఎత్తున ఆశావహులు క్యూ కడతారని భావిస్తున్నారు.

బలవంతంగా ఏకగ్రీవం చేస్తే ఎన్నిక నిలిపివేత సర్క్యులర్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

సర్పంచ్, వార్డు మెంబర్ల ఎన్నికల్లో బలవంతపు ఏకగ్రీవాలు జరిగితే ఆ ఎన్నికను నిలిపి వేయాలని జిల్లా ఎన్నికల అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మకరంద సర్క్యులర్ జారీ చేశారు. వేలం ద్వారా, బలవంతంగా సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాలకు జరిగే ఏకగ్రీవాలపై అధికారులకు ఎన్నికల కమిషన్ కీలక సూచనలు చేసింది. ఎన్నికల్లో వేలంపై ప్రత్యేక పర్యవేక్షణ విభాగం ఏర్పాటు చేస్తున్నట్టు మకరంద తెలిపారు. ఏదైనా గ్రామంలో బలవంతంగా నామినేషన్లను ఉపసంహరిస్తు న్నారని ఫిర్యాదులు అందినప్పుడు, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తదుపరి చర్యలు తీసుకోవాలని డీఈవోకు సూచించారు.

రాష్ట్ర స్థాయి ఎంసీసీ కమిటీ ఏర్పాటు

పంచాయతీల ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు రాష్ట్ర ప్రభుత్వం స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మేరకు గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. సీఎస్ చైర్మెన్‌గా జనరల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు సక్రమంగా జరిగేలా ఈ కమిటీ ప్రత్యేక దృష్టి పెట్టనుంది.

## అమరావతే గ్రోత్ ఇంజన్

మొదటి తరువాయి

భూములు తీసుకుని అభివృద్ధి చేద్దామని చూస్తున్నామని సిఎం తెలిపారు. తన హయాంలో ఎప్పుడూ భూసేకరణలో ఇబ్బందులు రాలేదన్నారు. భూముల ధరలు పెరగబోతున్నాయని, రిటర్నబుల్ ప్లాట్లను రైతులు అమ్ముకోవద్దని చెప్పారు. కొందరు రైతులు ఎఫ్ఎస్ఐ పెంచాలని కోరుతున్నారని, దీనిపై చర్చించి నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. రైతులు చెప్పే ఏ సమస్యనైనా వీలైనంతవరకు పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అందరూ కలిసి కట్టుగా ఉండాలని, ఐకమత్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. రెండో విడత భూ సమీకరణకు పూర్తిగా సహకరిస్తామని ముఖ్యమంత్రితో రైతులు చెప్పినట్లు సిఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సిఎం రూపొందించిన ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తే తమకు మేలు జరుగుతుందని రైతులు అన్నారు. రెండోదశ పూలింగ్‌కు అంగీకరించకపోతే అమరావతి మున్సిపాల్టీగానే మిగిలిపోతుందని ముఖ్యమంత్రి రైతులతో అన్నట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్ర సమస్యలు వినిపించండి.. ఎంపిలకు సిఎం దిశానిర్దేశం**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాష్ట్ర సమస్యలను స్పష్టంగా వినిపించాలని టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఎంపీలకు సూచించారు. పార్టీ ఎంపీలంతా సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మొంథా తుపాను నష్టపరిహారం త్వరగా రాష్ట్రానికి అందేలా చూడాలని సూచించారు. కృష్ణా గోదావరి జలాల్లో, గోదావరి ట్రిబ్యునల్, సాగునీటి ప్రాజెక్టుల అనుమతులపై కేంద్రాన్ని ఒప్పించేలా పార్లమెంట్‌లో రాష్ట్ర గొంతుకను వినిపించాలన్నారు. వంశధార - గోదావరి నల్లమల సాగర్ అనుసంధానం, వెలిగొండ, ఉత్తరాంధ్ర జల ప్రాజెక్టులన్నీ రాష్ట్ర భవిష్యత్‌ని నిర్ణయిస్తాయని తెలిపారు. పోలవరం ప్రాజెక్టును 2027లో జాతికి అంకితం చేసేందుకు కేంద్ర సహకారాన్ని కోరాలన్నారు. పత్తి, మొక్కజొన్న, అరటి ధరల పతనం, సిసిఐ నియమాల కారణంగా వచ్చిన సమస్యలను కేంద్రానికి వివరించి రైతులకు ఉపశమనం కల్పించేలా చూడాలని కోరారు. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ, హైడ్రోజన్, డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్, వసతులపై కేంద్ర సహాయం సాధించాలని సూచించారు. ఎంఎస్ఎంఇ పార్కులు, క్వాంటం వ్యాలీ, ఇన్నోవేషన్ ఎకో సిస్టమ్‌కు మద్దతు సాధించేలా ఎంపీలు కృషి చేయాలని ఆదేశించారు.

# భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహదం చేస్తాయి వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డీఈవో రంగయ్య నాయుడు

**(అక్షర వేదం ప్రతినిధి, వరంగల్)**

395 ఆర్.బి.వి.పి ఎగ్జిబిట్లు, 164 ఇన్స్పైర్ ప్రాజెక్టులు ప్రదర్శన ఆకట్టుకున్న విద్యార్థుల ఎగ్జిబిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు వరంగల్ జిల్లా స్థాయి ఇన్స్పైర్ మనక్ మరియు ఆర్ బి వి పిసైన్స్ ఎగ్జిబిషన్ వరంగల్ ఉరుసుగుట్ట లోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా ప్రారంభమైంది. నేటినుండి ఈనెల 29 వరకు నిర్వహించే సైన్స్ ఫెయిర్ ప్రారంభ కార్యక్రమం వరంగల్ జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ జిల్లా విద్యాశాఖ అధికారి బి. రంగయ్య నాయుడు మాట్లాడుతూ బాలలు భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్లు దోహదం చేస్తాయని, నూతన ఆవిష్కరణలకు బీజం వేసేది నేటి బాలలేనన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే నూతన ఆవిష్కరణలను విద్యార్థులు రూపొందించేలా చేయవలసిన గురతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. శాస్త్రీయ దృక్పథంతో విషయావగలను విద్యార్థులు కలిగి ఉండాలని, నేటి బాల శాస్త్రవేత్తలే రేపటి ఆధునిక భారత సమాజానికి పట్టుగొమ్మలు అన్నారు.జిల్లా సైన్స్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్.బి.వి.పి కింద 395 ఎగ్జిబిట్లు, ఇన్స్పైర్ మనక్



కింద 164 ప్రాజెక్ట్స్ విద్యార్థులు గైడ్ టీచర్ల సహకారంతో ప్రదర్శిస్తున్నారని తెలిపారు. స్టెమ్ ఫర్ వికసిత్ మరియు అమృతభారత్ అను ప్రధాన అంశంతో సైన్స్ ఫెయిర్ ను నిర్వహిస్తున్నామని, ఏడు ఉప అంశాలలో పోటీలు ఉంటాయన్నారు. ప్రదర్శనలో విద్యార్థులకు రెండవ రోజు అనగా 28వ తేదీ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడం అను అంశం తో సెమినార్ నిర్వహించ బడుతుందన్నారు. విద్యార్థులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లేదా చార్టుల సహాయంతో సెమినార్ పేపర్ ను సమర్పించాలని, సెమినార్లో పాల్గొనే ఆసక్తిగల విద్యార్థులు సైన్స్ ఫెయిర్ రెండవ రోజు ఉదయాన్నే వేదిక పాఠశాల వద్ద తమ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , తాళ్లపద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాల, కేజీబీవీ ఖానాపూర్ విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అతిథులుగా జిల్లా సెక్టోరియల్ అధికారులు ఉంౢ్రాతి సుజన్ తేజ, కొల్లూరి ఫ్లోరెన్స్, విజయ్ కుమార్, డిసిఇబి సెక్రెటరీ గారె కృష్ణమూర్తి, ఏసీజీఈ అరుణ, ఖిలా వరంగల్ ఎంఈఓ బి ప్రసాద్, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల అధినేత తాళ్ల మల్లేశం, డైరెక్టర్లు వంశీ ,వరుణ్, రాహుల్, ఖిలా వరంగల్ ఎంఈఓ బి ప్రసాద్, తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ జె వెంకటేశ్వరరావు, 18 కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా టి. శ్రీధరాచార్యులు వ్యవహరించారు. ఈరోజు ప్రదర్శనను 2000 మంది విద్యార్థులు తిలకించారు. రేపు విద్యార్థులను అధిక సంఖ్యలో సైన్స్ ఫెయిర్ తిలకించడానికి తీసుకురావాలని డి ఈ ఓ రంగయ్య నాయుడు ,జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ కోరారు. యూనివర్సిటీ డిగ్రీ కళాశాలల లెక్చరర్ లు జడ్జిలుగా వ్యవహరించారు. విద్యార్థులు చేసిన విభిన్న ఎగ్జిబిట్లు ఆసక్తికరంగా ఉన్నాయి.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ**
**-రామగిరి,కమాన్ పూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**అక్షర వేదం:నవంబర్ 27,రామగిరి**

నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి,కమాన్ పూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.కమాన్ పూర్ మండలం ఎంపిడిఓ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్,గుండారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం,రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం,పన్నూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎం.పీ.పీ.ఎస్.పన్నూరు పాఠశాల ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని





అన్నారు.కల్వచర్ల ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు10 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు.కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐ.ఈ.ఆర్.సి సెంటర్ లో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సమయంలో ఏదైనా డాక్యుమెంట్ సబ్మిట్ చేయని పక్షంలో ఆ వివరాలతో కూడిన రసీదు అందించాలని,ఎప్పటి వరకు డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలో గడువు రసీదు లో పొందుపర్చాలని కలెక్టర్ తెలిపారు.పన్నూరు గ్రామంలోని నామినేషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్ ప్రతి నామినేషన్ టి-పోల్ లో నమోదు చేయాలని అన్నారు.నామినేషన్ స్వీకరణ సమయంలో గ్రామం లోని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని,అనంతరం ఎం.పీ.పీ.ఎస్ పన్నూరు స్కూల్ ను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల యొక్క హాజరు వివరాలు,స్టాఫ్ వివరాలు తదితర విషయాలపై ఆరా తీశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి ఎంపీడీవో శైలజ రాణి,తహసిల్దార్ సుమన్,కమాన్ పూర్ ఎంపిఓ సౌమ్య,ఏపిఎం పద్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు

**ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేయాలి**
**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 27:**

జిల్లాలో తొలివిడత గ్రామ పంచా యతీ ఎన్నికలకు నామినేషన్ల స్వీ కరణ ప్రారంభమైన నేపథ్యంలో గ్రా మాలు అలాగే కోరుట్ల మండలం లోని మోహన్‌రావుపేట గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీస్ బోర్డు పై సక్రమంగా ప్రదర్శించబడ్డాయా అనే విషయాన్ని జిల్లా కలెక్టర్ పరి శీలించారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్ము ఎంత మంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. ఎలాంటి పొరపాట్లు జరగ కుండా నామినేషన్ల ప్రక్రియను ని ర్వహించాలని, నామినేషన్ దరఖా స్తు ఫారాలు తీసుకున్న వారి వివ రాలను కూడా రిజిస్టర్ లో నమో దు చేయాలని కలెక్టర్ సూచించా రు. దాఖలైన నామినేషన్లకు సం బంధించి జిల్లా కేంద్రానికి సకాలం లో రిపోర్టులు పంపించాలని అన్నా రు. నామినేషన్ స్వీకరణ, రికార్డు నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, అ భ్యర్థులకు అందిస్తున్న సౌకర్యాల పై ఆయన పలు సూచనలు అం దించారు. నామినేషన్




ప్రక్రియ చట్ట బద్ధంగా, ఎవరికీ ఇబ్బందులు లే కుండా పూర్తయ్యేలా అన్ని ఏర్పా ట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధి కారులను ఆదేశించారు. హెల్ప్ డె స్క్, పోలీస్ బందోబస్తు మరియు తదితర అంశాలను పరిశీలిస్తూ, స పోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అ ని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చే సే విషయంలో అభ్యర్థులకు అవస రమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుం డా పాటిస్తూ, ప్రశాంత వాతావర ణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వ హించాలని అన్నారు. ఎన్నికల ప్రవ ర్తనా నియమావళి పక్కాగా అమ లయ్యేలా చూడాలన్నారు. ఎన్నిక ల నిర్వహణకు సంబంధించి ఎలాం టి సందేహాలు ఉన్నా ఉన్నతాధికా రులను సంప్రదించాలని సూచిం చారు.నవంబర్ 27 నుంచి నవంబ ర్ 29 వరకు తొలి విడత ఎన్నికల ఉదయం 10:30 నుంచి సాయం త్రం 5 వరకు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని తెలిపారు. న వంబర్ 30 రోజున వీటి పరిశీలన ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 3 వరకు ఉపసంహరణ గడువు ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 7 మండలాల్లోని 122 గ్రా మాలు, 1172వార్డుల్లో డిసెంబర్ 11 న ఉదయం 7 నుంచి మధ్యా హ్నం 1 గంట వరకు పోలింగ్ జరగ నుందని అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్లు లెక్కించి ఫలి తాలు వెల్లడిస్తామని తెలిపారు.ఈ పరిశీలనలో ఎమ్మార్వోలు, ఎంపీడీ వోలు మరియు సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటు ధరల్లో గృహ నిర్మాణాలు

**-జనప్రియ అప్ స్కేల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.క్రాంతి కిరణ్ రెడ్డి**



**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షర వేదం):**

అందరికీ అందుబాటు ధరల్లో ఉండే గృహ సముదాయాల నిర్మాణాలు మొదలు పెట్టామని జనప్రియ అప్ స్కేల్ మేనేజింగ్ డైరెక్టర్ కె.క్రాంతి కిరణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనప్రియ అంటేనే నమ్మకం అని, నాలుగు దశాబ్దాల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. నమ్మకమైన సేవలకు కేరాఫ్ గా 40 ఏళ్లు పూర్తి చేసుకుని, 40 వేల ఫ్లాట్లు నిర్మించిన సందర్భంగా నగరంలోని లోని జేఆర్సీ కన్వెన్షన్ లో 40వ వార్షికోత్సవ వేడుకలతో పాటు తన తండ్రి, మెంటర్, జనప్రియ అప్ స్కేల్ ఫౌండర్ ఛైర్మన్ కె.రవీందర్ రెడ్డి 72వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రముఖ సింగర్ రేవంత్ పాల్గొని అహుతులను అల్లరించినట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరిన్ని మంచి ప్రాజెక్టులు చేపడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# భూగర్భ గనుల జి.యం పర్యటన

**అక్షర వేదం:నవంబర్ 27,రామగిరి**



గురువారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘు రాంరెడ్డి సందర్శించారు. వారికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకొంటున్న చర్యలను వివరించారు. అనంతరం లాంగ్వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి,4వ ప్యానెల్ తయారీ పనుల పై చర్చించారు.అనంతరం 3వ సీమ్ పంచ్ ఎంట్రీ లో రోడ్ హెడర్,బెల్టు,యంత్రాల అవసరాల పనులను పరిశీలించారు.వారు మట్లాడుతూ ప్రణాళిక ప్రకారం లాంగ్ వాల్ సాల్వేజింగ్ పనులు త్వరగా పూర్తిచేసి,లాంగ్ వాల్ నుండి భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య,ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్,ప్రాజెక్ట్ ఇంజినీర్ టి.రఘురాం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఓడేడు మానేరు పై నిర్మించిన బ్రిడ్జి గాలి వానకే కొట్టుకుపోయింది నిజం కాదా

**మంథని డివిజన్ మీడియా పాత్రికేయ సమావేశంలో టిపిసిసి ఎన్నికల కమీషన్ కో ఆర్డినేషన్ కమీటి సభ్యుడు శశిభూషణ్ కాచే**




**అక్షర వేదం/మంథని,నవంబర్ 27:**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మానేరు పై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాములు కూలిపోవడం పై మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు బాధ్యత వహించాలని గురువారం రోజున మంథని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో నిర్వహించిన మీడియా సమావేశంలో టిపిసిసి ఎన్నికల కమీషన్ కో ఆర్డినేషన్ కమీటి సభ్యుడు శశిభూషణ్ కాచే అన్నారు.మానేరు పై దాదాపు రూ.300 వందలు కోట్లతో నిర్మించిన చెక్ డ్యాము,ఓడేడు మానేరు పై నిర్మించిన బ్రిడ్జి గాలివానకే కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులను కాచే ప్రశ్నించారు.మీ ప్రభుత్వంలో మీరే నీటి పారుదల శాఖ మంత్రి గా ఉండి నిర్మించిన కాళేశ్వరం బ్యారేజీ,చెక్ డ్యాములు,బ్రిడ్జిలు నాసిరకం తో నిర్మించి,పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని హరీష్ రావు ను విమర్శించారు.అవినీతి కి పాల్పడి నాసరికంతో నిర్మించిన చెక్ డ్యాములపై విజిలెన్స్ అధికారులకు, తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి,రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్,కాంగ్రెస్ నాయకులు శంకర్, మంథని సురేష్, పర్షవేని మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

# అనారోగ్యంతో అటెండర్ మృతి



**అక్షర వేదం:నవంబర్27, రామగిరి** నవాబ్‌పేట గ్రామానికి చెందిన గోదావరిఖని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ గా పని చేస్తున్న కట్ట సంజీవ్ (55) గురువారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు.గుండె సంబంధిత సమస్యలు రావడంతో ఇటీవలి ఆయన ఆరోగ్యం క్షీణించింది.దీంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా,అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు.సంజీవ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఆయన మృతితో కుటుంబ సభ్యులు,బంధువులు విషాదంలో మునిగిపోయారు.

# రాజు సేవకు హ్యాట్సాఫ్




**అక్షరవేదం గోదావరిఖని: నవంబర్ 27** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సికింద్రాబాద్ లోని బోయిన్పల్లి ఇండియన్ నేవీ కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నాయకులు, గోదావరిఖని నివాసి సీనియర్ ఫోటోగ్రాఫర్ బత్తుల రాజు 29వ సారి రక్తదానం చేసి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వాహకులు రాజు ను అభినందించి సర్టిఫికెట్ అందజేశారు.

# డిసిసి పదవుల్లో సామాజిక న్యాయం కల్పించిన రేవంత్ రెడ్డి

**కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ ఎస్టీ బీసీ అధ్యక్షుడు నరసింహ నాయక్**



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ మేడిపల్లి:** నవంబర్ 27, తెలంగాణ రాష్ట్రంలో డిసిసి పదవుల్లో సామాజిక న్యాయం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎస్సీ ఎస్టీ బీసీ కుల సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపిన నరసింహ నాయక్.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సమన్యాయం పాటించే విధంగా బహుజనులకు పెద్ద పీట వేయాలని,కుల సంఘాల వారిగా వాళ్ళకు అభివృద్ధికి తోడ్పడాలని,అలాగే మంత్రి వర్గంలో లంబాడీలకు స్థానం కల్పించాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ఎస్ నాయకులు..**




**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి/ఉప్పల్:మేడిపల్లి, నవంబర్ 27,** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. జన్మదిన వేడుక సందర్భంగా సాధన ఇన్స్టిట్యూట్ ఫర్ ఇంటలెక్చువల్లీ ఛాలెంజ్ ఇన్స్టిట్యూట్లో గురువారం నాడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఎంతో ఆనందంగా డాన్సులు వేస్తూ, పాటలు పాడుతు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, శ్రేయోభిలాషులు ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**- అభివృద్ధికి అడ్డుపడుతున్న బీ.ఆర్.ఎస్ నాయకులు:గట్ల రమేష్**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్27** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో రామగుండం ప్రజల అభివృద్ధి, రామగుండం పవర్ ప్రాజెక్టులపై అవాస్తవ ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలకు నిరసనగా గురువారం హరీష్ రావు దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. నాయకులు మహంకాళి స్వామి, గట్ల రమేష్ మాట్లాడుతూ, హరీష్ రావు ఆరోపణలు పూర్తిగా అబద్ధాలని అన్నారు. గత 10 ఏళ్లలో రామగుండంలో ఒక్క భారీ ప్రాజెక్ట్ కూడా తీసుకురాకపోయి,ఇప్పుడు వచ్చిన అభివృద్ధి నిర్ణయాలపై విమర్శించడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని అన్నారు. 62.5 మె.వా" చిన్న యూనిట్ స్థానంలో 800 మె.వా" భారీ ప్రాజెక్ట్ నిర్మించే నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ ధైర్యమని అన్నారు. కొత్త ప్రాజెక్టు వల్ల స్థానిక యువతకు వేలాది ఉద్యోగాలు, చిన్న వ్యాపారులకు అవకాశాలు, తెలంగాణ గ్రేడ్ కి భారీగా విద్యుత్ లభిస్తుందని తెలిపారు. ఎన్టిపిసి - జెన్కో బిడ్డింగ్ పై హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల వేళ ఇచ్చిన మాటకు కట్టుబడి అభివృద్ధి ప్రదాత రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి కాబినెట్ సమావేశంలో ఆమోద ముద్ర వేస్తే, మళ్ళీ ఈ ప్రాంత అభివృద్ధిపై విషం కక్కడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంతల రాజేష్, దీటి బాలరాజు, పాతపెల్లి ఎల్లయ్య, ఎండీ. ముస్తఫా, దొంత శ్రీను, కొమ్ము వేణు, బాలరాజ్ కుమార్, దాతు శ్రీనివాస్, చెరుకు బుచ్చిరెడ్డి,బొమ్మక రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, సింహాచలం, ధూళికట్ట సతీష్, కొప్పుల శంకర్, సన్నీ,గడ్డం శ్రీనివాస్, నజీమొద్దీన్, కౌటం సతీష్, నజీమ్, కుడిదెల శివ, అరవింద్ లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2010కి ముందు ప్రభుత్వ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

**- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య**



**అక్షర వేదం /హైదరాబాద్** 2010కి ముందు నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన టెట్ అర్హత విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు లేఖ రాసి విజ్ఞప్తి చేశారు... 2010కి ముందు నియమితులైన టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఉండగా, ఇటీవల సుప్రీం కోర్టు తీర్పుతో మినహాయింపు లేకుండా పోయిందని ఎమ్మెల్సీ మల్క కొమరయ్య ఆందోళనను వ్యక్తంచేశారు.

**మల్క కొమరయ్య లేఖలో ప్రస్తావించిన మరికొన్ని కీలక అంశాలు**

2009లో అమలులోకి వచ్చిన పిల్లల ఉచిత & నిర్బంధ విద్యా హక్కు చట్టం స్పష్టంగా 31-03-2010 తర్వాత నియమితులైన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ అర్హతను తప్పనిసరి చేసింది. 2010కి ముందు నియమితులైన వారికి ఈ నిబంధన వర్తించదని ఆ చట్టంలో ఉందని గుర్తు చేశారు..అయినప్పటికీ, వివిధ కోర్టు తీర్పులు, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వం 2010కి ముందు నియమితులైన ఉపాధ్యాయులకు కూడా టెట్ అర్హత పరీక్షను తప్పనిసరి చేయడంతో రాష్ట్రంలో ఉన్న వేలాది మంది అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నారు అని స్పష్టం చేశారు.దశాబ్దాలుగా సేవలందిస్తున్న టీచర్స్ పై ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానాన్ని తిరోగమన చట్ట ప్రక్రియ ద్వారా అమలు చేయడం సహజ న్యాయ సిద్ధాంతాలకు పూర్తిగా విరుద్ధం అని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.ఉపాధ్యాయుల గౌరవం, సేవా భద్రత, మానసిక ఆరోగ్యం, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని టెట్ బంధనం నుంచి పూర్తిగా మినహాయించాలని మల్క కొమరయ్య కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ని ఆ లేఖలో కోరారు.

# కార్మికులను మభ్యపెడుతున్న గుర్తింపు సంఘం..

**-మెడికల్ బోర్డులో బాధిత కార్మికులకు న్యాయం జరగట్లేదు.. మిర్యాల రాజిరెడ్డి**

**-మైనింగ్ స్టాఫ్ కు తీరని అన్యాయం చేస్తున్న ఏఐటియుసి**




**అక్షరవేదం /గోదావరిఖని: నవంబర్ 27** సింగరేణిలో రెగ్యులర్ మెడికల్ బోర్డు నిర్వహించాలి వాస్తవ బాధిత కార్మికుడికి న్యాయం జరిగేలా కారుణ్య నియామక ఉద్యోగం వచ్చేలా యాజమాన్యం, గుర్తింపు సంఘం కృషి చేయాలని టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి కోరారు. ఈ మేరకు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత నాలుగు రోజుల క్రితం జరిగిన హై రిస్క్, అత్యవసర మెడికల్ బోర్డు లో 129 మంది పాల్గొనగా 19.5 శాతంతో 25మందిని మాత్రమే ఇన్వాల్యుడేషన్ చేసి ఉద్యోగాలకు అర్హులుగా ప్రకటించారని అన్నారు. దీంతో గత సంవత్సరం నాలుగవ నెల నుండి వివిధ కారణాలతో అనారోగ్యంతో విధులకు హాజరుకాకుండా మెడికల్ బోర్డుకు ఎదురుచూసిన కార్మికులకు నిరాశే మిగిలింది. గతంలో మెడికల్ బోర్డు నిర్వహించాలని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో పలు ఆందోళనలు చేసామని దాని ఫలితంగా బోర్డు నిర్వహించిన కార్మికులకు సరైన న్యాయం జరగలేదని ఆరోపించారు. మేమే నిర్వహించినమని చెప్పుకునే గుర్తింపు సంఘం కార్మికులకు జరిగిన అన్యాయం మైనింగ్ స్టాప్ కి సూటబుల్ జాబ్ అని తెలిపిన ఏఐటియుసి సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. రెగ్యులర్ మెడికల్ బోర్డు నిర్వహించేలా అన్ని కార్మిక సంఘాలు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, నూనె కొమురయ్య, పర్లపల్లి రవి, వడ్డేపల్లి శంకర్, బండి రమేష్, పోరాడి శ్రీనివాస్, చెల్పూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దుకాణ యజమానులు లైసెన్స్ తీసుకోవాలి

**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 27:**మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో మెట్ పల్లి పట్టణంలోని దుకాణ యాజమాన్యులకు ఆన్లైన్లో తమ ఫోన్ లో రెన్యువల్ ఫీజు కట్టు కోవడానికి అవగాహన చేయడం జ రిగింది కమిషనర్ మాట్లాడుతూ ప ట్టణంలోని దుకాణ యజమానులు లైసెన్స్ తప్పకుండా తీసుకోవాలని లైసెన్స్ తీసుకున్నవారు రెన్యువల్ ఫీజు చెల్లించాలని లేకుంటే ఆన్లైన్ పెనాల్టీ పెరుగుతుందని ఇది గమ నించి లైసెన్స్ ఫీజు చెల్లించాలని షాపు లైసెన్స్ తీసుకోకుండా షాప్ నడిపించినచో మున్సిపల్ చట్ట ప్ర కారం చర్యలు తప్పవని ఇందుకు మున్సిపల్ సిబ్బందికి సహకరించ గలరని తెలిపినారు.ఈ కార్యక్ర మంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ,ముజీబ్ , సిబ్బంది పాల్గొ న్నారు



# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

-జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ఐపిఎస్

-అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 27:** సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా ప టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామ ని అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.మొదటి విడత లో బాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావ డం జరిగిందని, నామినేషన్ ప్రక్రి యకు అనుగుణంగా ఎలాంటి అ వాంఛనీయ సంఘటనలు జరగ కుండా భద్రత ఏర్పాట్లును చేయ డం జరిగిందని అన్నారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని ఐలాపూ ర్, పైడిమడుగు గ్రామలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డి ఎస్పి తో కలిసి పరిశీలించారు. నా మినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నా మినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నా రు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖల సంద ర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ను క చ్చితంగా పాటించాల్సి ఉంటుంద ని అన్నారు.

సర్పంచ్ అభ్యర్థుల కు పోలీ సుల సూచనలు

1. అభ్యర్థులు అనుమతి పొం దిన వాహనాలను మాత్రమే వినియోగించాలి.
2. ఊరేగింపు కార్యక్రమాలు ఎ న్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి.
3. కుల, మత, ప్రాంత, వర్గ వి భేదాలు రెచ్చగొట్టే విధంగా ఎ వరూ మాట్లాడరాదు.
4. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వి నియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలి.
5. వాహనాలపై రిటర్నింగ్ అధి కారి జారీ చేసిన పర్మిట్ ఒరి జినల్ కాపీతో పాటు వాహ నం నంబర్, అభ్యర్థి పేరు ప్ర దర్శించాలి.
6. నామినేషన్ కేంద్రంలోకి మొబై ల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అను మతి లేదు.
7. నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి త న అనుచరులు, మద్దతుదా రులు మొదలైన వారు రిట ర్నింగ్ అధికారి కార్యాలయ నికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమేఅనుమతించబడును.
8. రిటర్నింగ్ అధికారి కార్యాల యంలోకి ప్రవేశం ఎన్నికల నిబం ధనల ప్రకారం అభ్యర్థి మరియు మరో ఇద్దరికి మాత్రమే అనుమతిం చబడుతుంది.

ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, కో రుట్ల సీఐ సురేష్, ఎస్.ఐ లు చిరం జీవి, రామచంద్రం ఉన్నారు.

# దీక్షాదివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



-మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి

-పీర్జాదిగూడ పార్టీ కార్యాలయంలో దీక్షాదివస్ సన్నాహక సమావేశం

-తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రజల్లోకి తీసుకెళ్లనున్న బీఆర్ఎస్



**అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి/మేడిపల్లి: పిర్జాదిగూడ,నవంబర్ 27,** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈ నెల 29వ తేదీన జరగనున్న "దీక్షాదివస్" కార్యక్రమం విజయవంతం చేసేందుకు పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రధానకార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ సన్నాహక సమావేశానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న నాయకుడు మహానేత కేసీఆర్ చేసిన గొప్ప పోరాటం,వేలాది మంది విద్యార్థులు,యువత చేసిన త్యాగాలు,ఉద్యమ నాయకత్వం చూపిన దీక్షలు, నిరాహార దీక్షలు, ఆత్మాహుతులు వంటి చారిత్రక ఘటనలను ప్రజలకు మరోసారి గుర్తుచేయడం,తెలంగాణ తల్లి, అమర వీరుల స్థూపాలకు పాలాభిషేకం,వృద్ధాశ్రాయాలలో పండ్లు పంపిణీ చేయడం, తెలంగాణ ఉద్యమ చరిత్ర యొక్క ఛాయ చిత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి,కొల్తూరు మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి,14 వ డివిజన్ అధ్యక్షుడు జావిద్ ఖాన్, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లోకకవి అందెశ్రీకి జాతీయ సంగీత కళాకారుల ఘన నివాళి

-జాతీయ సంగీత కళాకారుల సంఘం- తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అందెశ్రీ సంస్మరణ సభ

- అందెశ్రీ విగ్రహాన్ని రవీంద్ర భారతి- ట్యాంక్ బండ్ ల వద్ద నెలకొల్పాన్న జాతీయ సంగీత కళాకారుల సంఘం అధ్యకుడు ఎల్. వి. చెన్నారావు



**అక్షర వేదం /హైదరాబాద్ నాయిడి మహీపాల్ రెడ్డి(సీనియర్ జర్నలిస్ట్), ప్రత్యేక ప్రతినిధి:** గురువారం సాయంత్రం రవీంద్ర భారతి మినీ హాలు అందెశ్రీ అభిమానులతో నిండిపోయింది. జాతీయ సంగీత కళాకారుల సంఘం–తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అందెశ్రీ సంస్మరణ సభలో అందరి నోటా అందెశ్రీ పాట వినిపించింది. అందెశ్రీ రాసిన అక్షరాలు అలలా ప్రసంగికుల నోట ప్రవహించి...సభికుల మస్థిస్కాల్లో చెరగని ముద్ర వేశాయి.జయ జయహే...జయ జయహే... తెలంగాణ జననీ నీరాజనం అనే గేయం చెవిన పడగానే... మాయం అయిపోతున్నడమ్మ మనిషన్నవాడు అన్న పాట వినిపించగానే... అందరికీ అందెశ్రీ గుర్తుకు వస్తారని సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ రాపోలు సుదర్శన్ అన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ పాత్రికేయుడు కె. శ్రీనివాస్ మాట్లాడుతూ...మనిషి మన మధ్య ఉన్నప్పుడు... వారిని అంచనా వెయ్యలేమని... వారు ప్రవహించే నదిలా... ఏ భావాలలో బందించబడని మహా కవి అందెశ్రీ అన్నారు. నదులపై ఆయన చేసిన పరిశోదన చరిత్రలో నిలిచి పోతుందన్నారు.అందెశ్రీ రాసిన జయ జయహే...జయ జయహే... తెలంగాణ జననీ నీరాజనం అనే గేయం ఏ ఒక్క రోజులోనో రూపొందలేదని... సుమారు పది ఏళ్లకుపైనే పట్టిందని... తెలంగాణ జాతీయ గీతం వెనుక ఉన్న అందెశ్రీ కృషిని కె. శ్రీనివాస్ గుర్తు చేశారు.ప్రముఖ కవి నాలేశ్వరం శంకర్ మాట్లాడుతూ...అందెశ్రీలాంటి కవులు చాలా అరుదుగా ఉంటారన్నారు. అందెశ్రీ రాసిన ప్రపంచ నదుల చరిత్ర పుస్తక రూపంలో వస్తే... ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.ప్రముఖ కవి, సినీ–టీవీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్ మాట్లాడుతూ... అందెశ్రీ జీవితంలోని విభిన్న కోణాలను గుర్తు చేశారు. తన సాహిత్యం తోనే కాకుండా... జీవన విధానంలో కూడా విలక్షణత చూపారని... అందెశ్రీలాంటి వ్యక్తులు చాలా సమాజంలో అరుదుగా ఉంటారని మౌనశ్రీ మల్లిక్ అన్నారు. అందెశ్రీని అడుగడుగునా అణగదొక్కాలని ఎంతో మంది ప్రయత్నించారని... అయినా అందెశ్రీ తనదైన పంథాలో ముందుకుసాగారని మౌనశ్రీ అన్నారు. మౌనశ్రీ మల్లిక్ నోట వచ్చిన అందెశ్రీ పాటలు ఆహుతులను అలరించాయి.అందెశ్రీ మిత్రుడు చిక్కా శంకర్ అందెశ్రీ గురించి పాడిన దీర్ఘ కవిత అందరినీ ఆకట్టుకుంది. ఆనాటి మహా కవి కాళిదాసు తన కవితాక్షరాలతో... పండిత పామర జనాలను అలరిస్తే... ఈనాటి మన అందెశ్రీ తన కవిత్వంతో అన్ని వయసుల వారిని ఆకట్టుకున్నారని... బడిలో అక్షరాలు చదవని అందెశ్రీ... ఆసు కవిగా అవతరించి... కవిగా, వాగ్గేయ కారుడుగా... రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మన్ననలు అందుకున్నారని అన్నారు. అందెశ్రీ మరణించినా... ఆయన కవిత్వం, పాటల రూపంలో అజరామరంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారి గుండెల్లో నిలిచిపోతారని జాతీయ సంగీత కళాకారుల సంఘం అధ్యకుడు ఎల్. వి. చెన్నారావు(సీఎన్ఆర్) తెలిపారు. కవిత్వం, పాటలతో తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిలో నిలిచిపోయిన అందెశ్రీ విగ్రహాలను రవీంద్ర భారతి ప్రాంగణంతో పాటు ట్యాంక్ బండ్ పై కూడా నిలిపి ఆవిష్కరించాలని... అప్పుడే ఆయనకు సముచిత గౌరవం ఇచ్చినట్టు అవుతుందని ఎల్.వి. చెన్నారావు కోరారు. ఈ విషయంలో ప్రభత్వ పెద్దలు, అధికారులు చొరవ చూపాలని వినతి చేశారు. కార్యక్రమంలో భాగంగా అందెశ్రీ ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరించడం విశేషం. డాక్టర్ రాపోలు సుదర్శన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కె. శ్రీనివాస్, ప్రముఖ రచయిత నాళేశ్వరం శంకర్, ప్రముఖ సినీ–టీవీ గీత రచయిత మౌనశ్రీ మల్లిక్, దైవజ్ఞ శర్మలతో పాటు అందెశ్రీ అభిమానులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో గాయపడిన ఆర్టిఐ పాత్రికేయ సోదరుడిని పరామర్శించిన డివిజన్ మీడియా పాత్రికేయులు



**అక్షర వేదం/మంథని,నవంబర్27:** పెద్దపెల్లి జిల్లా మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన ఆర్టిఐ పాత్రికేయ సోదరుడు కాసిపేట శ్రీకాంత్ కొద్ది రోజుల క్రితం తన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి వెళ్లే క్రమంలో కోతులు ఒక్కసారిగా గుంపులుగా వచ్చి దాడి చేయడంతో పాటు,తన టువీలర్ వాహనానికి అడ్డుగా రావడంతో బైకు పై వెళ్తున్న అతడు అదుపుతప్పి కింద పడిపోవడం జరిగింది.ఈ ప్రమాదంలో అతనికి కాలు ఫ్రాక్చర్ అవ్వడంతో పాటు,తీవ్ర గాయాలయ్యాయి.ఈ కోతుల సమస్య విపరీతంగా ఉందని ప్రజలు భావిస్తున్నారు.ఇప్పటికీ ఎన్నో సందర్భాల్లో దారి వెంబడి పోయే గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ దాడి చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్న ఈ కోతుల సమస్య పట్ల గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది పట్టించుకోవడం లేదని మల్లారం గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ యంత్రాంగంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య పట్ల ఇప్పటికైనా అధికారుల్లో చలనం వచ్చి ఈ సమస్యకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని ప్రజలు భావిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న మంథని డివిజన్ మీడియా పాత్రికేయులు సూర్య దిశ మంథని ఆర్సి ఇంచార్జ్ ఏగోలపు సంతోష్ గౌడ్,డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వర్కింగ్ పెద్దపల్లి జిల్లా ప్రచార కార్యదర్శి,అక్షర వేదం పత్రిక మంథని టౌన్ ఇంచార్జ్ మాదేశి శ్రావణ్ కుమార్ శ్రీకాంత్ ఇంటికి వెళ్లి ప్రమాదం జరగడానికి గల కారణాన్ని తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు..

## బిసి ఉద్యమానికి మద్దతు తెలిపిన మందకృష్ణ

-కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ మెదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జోరీ గల శ్రీనివాస్



**హైదరాబాద్, నవంబర్ 27 (అక్షర వేదం) :** బిసి జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాలయానికి వచ్చి బిసి ఉద్యమానికి సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగ గురువారం తన సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ మెదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జోరీగల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ రిజర్వేషన్ లో బీసీలకు అన్యాయం

-BRS నాయకులు గాజుల విక్రమ్



**అక్షర వేదం / కాటారం నవంబర్ 27** రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికల్లో బీసి లకి 42 % శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి 17 % శాతం తగ్గించి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బీసి ప్రజానీకానికి తీవ్రమైన మోసం చేశారని ఆరోపించారు.ఇక మన కాటారం మండలంలో ఉన్న 24 గ్రామపంచాయతీ స్థానాలకు గాను కేవలం 2 స్థానాలు మాత్రమే కేటాయించడం దారుణమని ఖండించారు. కులగణన పేరుతో వందల కోట్ల రుపాయలు దేనికి ఉపయోగపడే కార్చు చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు.

## ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సంగెం అరుణ




**అక్షర వేదం/మంథని, నవంబర్27:** మంథని మండలంలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలకు గురువారం రోజున మంథని మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో తొలి రోజు ఖానాపూర్ ఎస్సీ మహిళ గ్రామ పంచాయతీ నామినేషన్ల క్లస్టర్ కేంద్రమైన ఎక్లాస్పూర్ లో సంగెం అరుణ గట్టయ్య సర్పంచ్ అభ్యర్థిగా తన మద్దతుదారులతో వచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.సర్పంచ్ఎన్నికల్లో ఖానాపూర్ గ్రామం నుంచి సర్పంచ్ గా విజయం సాధిస్తానని సంగెం అరుణ గట్టయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.ఖానాపూర్ లో 8 వార్డులు ఉండగా 2 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నారు.ఇక్కడ మొత్తం 752 ఓటర్లు ఉండగా,పురుష ఓటర్లు 372,మహిళా ఓటర్లు 380 మంది ఉన్నారు.డిసెంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి.అదే రోజు ఎన్నికల ఫలితాలు,ఉప సర్పంచ్ ఎన్నిక ఉంటుంది..

# సమాజ హితవరుడు,సేవాతత్పరుడు శ్రీమాన్ మాచవరం వేంకటేశ్వర్లు

**-విశ్రాంత ప్రాంతీయ రవాణాశాఖాధికారి, మరియు చైర్మన్,రామానుజ ఫిలసాఫికల్ ట్రస్ట్ బిహైదరాబాద్ సేవా ప్రస్థానం**

**-ఏడేళ్ళలో కోటి రూపాయల వితరణే లక్ష్యంగా విజయం సాధించిన వైనం**

**అక్షర వేదం/తొర్రూరు:-నవంబర్ 27.**
జీవన ప్రస్థానం: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని నందనం గ్రామ వాస్తవ్యులైన కీర్తిశేషులు మాచవరం వేంకటమ్మ వేంకటపాపయ్య సంతానమే శ్రీమాన్ మాచవరం వేంకటేశ్వర్లు . వీరు 24.6.1958 రోజున వారి అమ్మమ్మ ఊరైన పూర్వం నల్లగొండ జిల్లా,గుండాల మండలం లోని చిన్నపడిశాల గ్రామంలో జన్మించారు.

**కుటుంబ నేపథ్యం:**
వీరి భార్య పేరు:నళినీదేవి,వీరికి స్వేత,డా:శృతి అనే ఇద్దరు కుమార్తెలు.వీరి అల్లుళ్ళు గోపినాథ్, డెల్లిబాబు కాగా,వీరికి ఇంకా మనుమడు,మనుమరాళ్లు చిరంజీవులు వేంకట సాయి హితేష్,అక్షిత,ఆబుషి ఉన్నారు.

విద్యాభ్యాసం: ప్రాథమిక విద్య నందనంలోనూ,మాధ్యమిక విద్య మోత్కూరులోనూ, సెకండరీ మరియు ఇంటర్ విద్య నల్గొండలోనూ,డిగ్రీ హైదరాబాదులోనూ చదివినారు. ఉద్యోగ ప్రస్థానం:అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ నందు వీరు 1988వ సంవత్సరంలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం జరిగి విధి నిర్వహణలో చేరినారు.ఉద్యోగంలో చేరిన తర్వాత ఉన్నత చదువుల కోసం 1997 వ సంవత్సరంలో కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో ఉన్న హెచ్.కే.ఈ ఇంజనీరింగ్ కాలేజీ నుండి మూడు సంవత్సరాల డిప్లమా ఇన్ ఆటోమొబైల్ ఇంజనీరింగ్ (డీ.ఎ.ఈ) కోర్స్ ను,లాస్ ఆఫ్ పేతో ఎడ్యుకేషన్ లీవ్ పెట్టి పూర్తి చేసినారు.2004లో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందినారు.2009లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందినారు.వీరు హైదరాబాద్,రంగారెడ్డి,నిజామాబాద్,కామారెడ్డి,గద్వాల్ పెబ్బేర్,మహబూబ్ నగర్ తదితర ప్రాంతాలలో కలసి మొత్తంగా మూడు దశాబ్దాల ఉద్యోగ సేవాకాలం ముగిసింది. రీజినల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ గా అత్యున్నత పదోన్నతి పొందిన తర్వాత తేది:31.5.2015 న మహబూబ్ నగర్ నుండి పదవీ విరమణ పొందినారు.

**సామాజిక స్పృహ కల్గిన వ్యక్తి:**
వీరు ఉద్యోగంలో చేరినప్పటి నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు.ఆ వయస్సులో పడిన భీజాలే ఇంతితై వటుడింతై అన్నట్లుగా,ఉద్యోగ సమయం లోనూ,ఆ తదుపరి విరమణ చేసిన తర్వాతకాలం లోనూ దారిద్ర్య దిగువరేఖ నున్న వారికి సహాయ సహకారమందించాలనే ఆలోచనారూపమే రామానుజ సంక్షేమ పరిషత్ ఫౌండర్ మెంబర్ గా మారారు.ఆ తర్వాత కొంతకాలం పరిషత్ జంట నగరాల అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా, పనిచేశారు.ఈ పరిషత్ చాత్తాద సంఘంలో విలీనమయ్యే వరకు ఆయన ఆ బాధ్యతలో కొనసాగినారు.1990 నుండే సంఘం సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. తేది:5.3.2018 రోజున రామానుజ ఫిలసాఫికల్ ట్రస్ట్ చైర్మన్ గా స్వచ్ఛందంగా పదవీ బాధ్యతలు స్వీకరించి ఏడు సంవత్సరాలకు పైగా ఆ పదవిలో కొనసాగారు.ఆ కాలంలోనే నిరంతరాయంగా, కుల మతాలకతీతంగా పలు సేవా కార్యక్రమాలకు స్వీకారం చుట్టి రమారమి ఒక కోటి రూపాయల వితరణే లక్ష్యంగా తన పరిధిలో ఉన్న వనరులనుపయోగించి విస్తృతస్థాయిలో వందలాది దాతల నుండి, ప్రత్యక్షంగా పరోక్షంగా విరాళాలను సేకరించారు ఆ దాతలను ఆయా సమయాలలో, కృతజ్ఞతాభావంతో సన్మానించి అనుకున్న గమ్యాన్ని చేరిన మనసున్న మహా మనిషి ఆయన.

**కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు:**
కుల,మతాలకతీతంగా ఆయా సంఘాల వారికి కోసం కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ఒక్కో కమ్యూనిటీ హాలుకు 50 వేలకు తగ్గకుండా భూరి విరాళాన్ని ,తానుగా తన స్వంత డబ్బు ఖర్చు పెడుతూనే,విలువైన కాలం, దూరభారాలు,రవాణా వ్యయ ప్రయాసలకు తలొగ్గకుండా, దాదాపు తెలంగాణ రాష్ట్రమంతా అన్ని జిల్లాలు అన్ని ప్రాంతాలు కవర్ చేస్తూ, కలియ తిరుగుతూ,దాతల సహకారంతో వితరణ చేసినారు.మన సంఘం బిల్డింగ్ మరమ్మత్తుకోసం ఇటుకలను సైతం ఇప్పించారు.

**ప్రకృతి వైపరీత్యాల సమయంలో:**
2009 వ సంవత్సరంలో ఏర్పడిన ప్రకృతి వైపరీత్యానికి ప్రధానంగా వరదల్లో నష్టపోయిన కర్నూలు,మహబూబ్ నగర్,గుంటూరు,కృష్ణ తదితర జిల్లాల వారికి ఇందులో ఇల్లు కూలిపోయినవారికి ఇతోధిక సహాయ సహకారాలందిం చటంతో పాటుగా,అగ్ని ప్రమాదంలో ఇళ్లు కాలిపోయిన వారికి నిలువ నీడలేని నిస్సహాయులెందరికో ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పలువురు దాతల ద్వారా విరాళాలు సేకరించి వంట సామాగ్రి,దుప్పట్లు,బట్టలు తదితరాలు పంపిణీ చేశారు.ఒక్కో సందర్భంలో బి.హెచ్. ఈ.ఎల్.ట్రస్ట్, మహేశ్వరం ట్రస్ట్ ల సహకారాన్ని సైతం అర్థించినారు.

**కోవిడ్ బాధితులకు సహకారం:**
2019బి20 లో కోవిడ్ వ్యాప్తి వల్ల ఆర్థికంగా చితికిన కుటుంబాలకు అనగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక,తమిళనాడు, పాండిచ్చేరి తదితర రాష్ట్రాల వారికి సుమారు మూడు వందల కుటుంబాలకు ఆన్లైన్ ద్వారా ఆర్థిక సహాయమందించి ఆపద్బాంధవుడయ్యారు.

అనాథలకు,నిస్సహాయులకు సహకారం:
పలు చోట్ల ప్రధానంగా రోడ్ల వెంట,బస్టాండ్లలో,ఫుట్ పాత్ లు,వీధి కూడళ్ళలో, ధీనావస్థలో ఉండి అక్కడనే నిద్రిస్తున్న వారికి దుప్పట్లు, బట్టలు పంపిణీ చేయడం జరిగింది.

పారిశుద్ధ్య కార్మికులకు సహాయ కార్యక్రమాలు
పలు మున్సిపాలిటీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వారి కనీస అవసరాలు తీర్చే దిశగా నిత్యావసర సరుకులు, దుస్తులు,మగవారికైతే ప్యాంటు,షర్టు,ఆడవారికైతే చీరలు పంపిణీ చేయడం జరిగింది.

**దేవాలయాల,అన్నదాన సత్రాల నిర్మాణ సహాయం:**
రాష్ట్రంలోని శిథిలావస్థలో ఉన్న పలు దేవాలయాల స్వల్ప మరమ్మతుల కోసం అలాగే విశిష్టమైన పలు దేవాలయాలలో అన్నదాన సత్రాల కోసం కూడా భారీ విరాళాలు ఇచ్చినారు.

**వేద పాఠశాలలకు,పూజారుల శిక్షణా కార్యక్రమాలకు విరాళం:**
ఓ సాంప్రదాయవాదిగా మన దేశం యొక్క సనాతన ధర్మం పరిరక్షణ కోసం,ఈ సత్సంప్రదాయాన్ని భావితరాలకు అందజేసే కోణంలో ఆ దిశగా నిరంతరం కృషి చేస్తున్న ,వేద పాఠశాలల నిర్వహణ భారాన్ని తగ్గించే దిశగా అంటే ఉదాహరణకు గజ్వేల్ వద్ద గల దిలాల్ పూర్ లోని హయగ్రీవ వేద పాఠశాలకు ఆర్థిక సహాయం అందించారు.అలాగే ధార్మిక వ్యవస్థను పరిరక్షిస్తూనే,ఔత్సాహికులైన యువతకు ఓ ఉపాధిరంగంగా ఉపయోగపడే పలుమార్లు జరిగిన పూజారుల శిక్షణా కార్యక్రమాల్లో భోజన సదుపాయాలు కల్పించడంతోపాటు ఆర్థిక సహాయం కూడా చేసినారు.అలాగే మన యాగ్నీకులు రాసిన కొన్ని ఆధ్యాత్మిక గ్రంథాల ప్రచురణకు కూడా సహాయం చేసినారు

**పేద గృహిణులకు సహాయం:**
జీవనోపాధి లేని,ఆర్థిక స్తోమత లేని పేద గృహిణులకు వారి వారి అవసరాలను గుర్తించి,
ఒక్కోసారి వధువులకు వివాహఖర్చులకు ఆర్థిక సహకారమందించడంతో పాటుగా,గ్రైండర్లు,పేపర్ ప్లేట్స్ తయారీ యంత్రాలు,కుట్టుమిషన్లు,ఎంబ్రాయిడరీ మిషన్లు,కర్రీ పాయింట్ కోసం ఆర్థిక సహకారమందించడం జరిగింది.

**వితంతువులకు, దివ్యాంగులకు,వృద్ధులకు చేయూత:**
భర్తను కోల్పోయి,ధీనావస్థలో ఉన్న ప్రధానంగా వందలాది ఒంటరి మహిళలకు,వృద్ధులకు తమ రోజువారీ జీవనం గడవటం కోసం నెల నెలా వారి ఖాతాల్లో ఉడతాభక్తిగా నగదును జమ చెయ్యడంతో పాటుగా,తమ జీవనం కోసం అయ్యే ఖర్చులకు గాను అవయవలోపం మూలంగా ఏ పని చేయలేని స్థితిలో ఉండి బాధపడే దివ్యాంగులకు సైతం నెలనెలా ఓ పెన్షన్ లాగా ఆర్థిక ప్రోత్సాహకాలు వారి ఖాతాలలో వేయటంతో పాటు ఆయా ప్రాంతాలకు స్వయంగా వెళ్లి అందించినారు.

**దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు నెలవారీ సహాయం:**
దీర్ఘకాలికంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిరుపేదవర్గానికి నెలవారీగా వారి మందుల ఖర్చుల నిమిత్తం మరీ ముఖ్యంగా క్యాన్సర్ లాంటి వ్యాధిగ్రస్తులకు నెల నెలా వారి ఖాతాలలో ఆర్థికసహాయాన్ని జమ చేయడం జరిగేది.పేద మరియు మెరిట్ విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ:
బి.టెక్బీఎం.బి.బి.ఎస్ లాంటి అధిక ఆర్థికభారం పడే ఉన్నత చదువులు చదవాలని కుతూహలం ఉండి ఆర్థిక స్తోమత లేక మధ్యలో చదువు ఆగిపోయే పరిస్థితిలో అలాంటి నిరుపేద విద్యార్థులను గుర్తించి వారికి ఏడాదికోసారి స్కాలర్ షిప్పుల రూపేణా,మెరిట్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదు ప్రోత్సాహకాలనం దించారు.అలా ఎందరో విద్యార్థులు ఆ చదువును పూర్తిచేసి ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడినారు.
చరమాంకం: ఇలాంటి సేవాతత్పరత కలిగిన శ్రీమాన్ మాచవరం వేంకటేశ్వర్లు ప్రస్తుతం తన సేవకు కొనసాగింపుగా,పూర్వ అనుభవాల మేళవింపుతో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం ద్వారా మరింత సేవనందించాలనే సుదృఢవాంఛతో రాష్ట్ర అధ్యక్ష నాయకత్వ బాధ్యత చేపట్టడం కోసం ముందుకు రావటం గమనార్హం.ఇదే కోణంలో తెలంగాణా రాష్ట్రంలోని అన్ని జిల్లాల బంధు మిత్రులందరూ వీరి నాయకత్వాన్ని బలపరచడానికి గాను నిండు మనస్సుతో ముందుకు రావాల్సిందిగా,ఆయన అభిమానులంతా ముక్త కంఠంతో,సాదరంగా ఆహ్వానిస్తున్నారు.



వ్యాసకూర్పు:
పరాంకుశం రఘు నారాయణ
గ్రామం :తొర్రూరు
మహబూబాబాద్ జిల్లా
చరవాణి:9949749987

# ర్యాగింగ్ చట్ట రీత్యా నేరం దీని వల్ల భవిష్యత్తు నాశనం అవు తుంది







**-జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్**

**-గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు ప దార్థాలకు అలవాటు పడి జీవితా లు నాశనం చేసుకోవద్దు.**

**-ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా వై ద్య కళాశాలకు మంచి పేరు తీసు కురావాలి.**

**అక్షర వేదం/జగిత్యాల నవంబర్ 27:**
జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వై ద్య కళాశాల విద్యార్థులకు ర్యాగిం గ్ మరియు డ్రగ్స్ వంటి మత్తు ప దార్థాల వల్ల కలిగే దుష్పరిణామా లపై అవగాహన సదస్సును పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అ తిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరై విద్యార్థులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చట్టవిరుద్ధ చర్య లకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడ కూడదని, అలాంటి ఘటనలు జరి గితే కఠినమైన చట్టపరమైన చర్య లు తప్పవని స్పష్టం చేశారు. స్నేహ పూర్వక వాతావరణంలో చదువు కోవాలని, సీనియర్లు జూనియర్ల ను ప్రోత్సహించి మార్గనిర్దేశనం చే యాలని, భయపెట్టడం వంటి చర్య లు చేయకూదని అన్నారు.ర్యాగిం గ్ వల్ల బాధితుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని, గతం లో ర్యాగింగ్ కారణంగా అనేక మం ది విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోయిన సంఘటనలు ఉన్నా యని గుర్తుచేశారు. ర్యాగింగ్ నిరో ధక చట్టం ప్రకారం ర్యాగింగ్ లో పా ల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసు లు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహి ష్కరణ, స్కాలర్షిప్ రద్దు, భవిష్య త్తులో ఉద్యోగ అవకాశాల కోల్పో వడం వంటి తీవ్ర శిక్షలు ఉంటాయ ని ఎస్పీ వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందు కు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ ను పూర్తిగా నిర్మూలించేం దుకు అందరూ కలిసి పనిచేయాల ని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే 100 నంబర్ కు లేదా సమీప పోలీస్ స్టేషన్కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కళాశా లలో యాంటీ-ర్యాగింగ్ కమిటీ ల ను బలపరచాలని అధ్యాపకులకు సూచించారు.గంజాయి, డ్రగ్స్ వం టి మత్తు పదార్థాలు విద్యార్థుల భ విష్యత్తును నాశనం చేస్తాయని, ఇ టువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మ త్తు పదార్థాలకు సంబంధించిన స మాచారం అందించినా పోలీస్ శా ఖ వెంటనే చర్యలు తీసుకుంటుం దని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో యాం టీ-ర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణా కర్, కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, హెచ్ ఓ డి కాద్రి, అధ్యాప కులు మరియు 200 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మొదలైన పంచాయతీ ఎన్నికల నామినేషన్ల సందడి



**అక్షర వేదం/మంథని,నవంబర్ 27:**
గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికల నామినేషన్ల సందడి గ్రామాల్లో మొదలైంది.నామినేషన్ల మొదటి రోజు గురువారం రోజున మంథని డివిజన్ లోని మంథని,రామగిరి కమాన్పూర్,ముత్తారం నాలుగు మండలాల్లో సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ క్రింది విధంగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.మంథని మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 37 నామినేషన్లు,వార్డు మెంబర్ల స్థానాలకు 13 నామినేషన్లు దాఖలు అయ్యాయి.కమాన్ పూర్ మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 16 నామినేషన్లు,వార్డు మెంబర్ల స్థానాలకు11 నామీనేషన్లు దాఖలు అయ్యాయి.ముత్తారం మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 8 నామినేషన్లు,వార్డు మెంబర్ల స్థానాలకు 2 నామినేషన్లు దాఖలు అయ్యాయి.రామగిరి మండలంలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 10 నామినేషన్లు,వార్డు మెంబర్ల స్థానాలకు 4 నామినేషన్లు దాఖలైనట్లు సమాచారం..